284) భైరవి

ప॥ మామాట వినవె కొంత మన్నించి నీవు। నీమనసు కోరికల నేరుపులలోనా॥

చ॥ మొక్కకువె నిన్నతడు మొగము చూచినదాక। గుక్కుచు నింతుల పెద్దకొలువులోన।
పెక్కుమాటలాడకువె పేర బిలిచినదాకా। అక్కరైన సరసపుటాసలలోన॥

చ॥ కేరినవ్వకువె తానె కేలు పయిచాచినదాక। సారమైన వలపుల సందడిలోన।
అరసి చూడకువె నిన్నాయము లంటినదాక। బీరపు తమకముల పెనగులలోన॥

చ॥ కొసరకువె యాతడు గొబ్బున గూడినదాక। ముసగసల యాకతముల మీలోన।

************************************************************************



************************************************************************

మొసగి శ్రీవేంకటేశు డిదివో నిన్ను గలిసె। అసురుసురుగాకు నెయ్యములలోన॥